క్లుప్తంగా

ఎస్టీయూ కార్యవర్గం ఎన్నిక



అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యలగొండ శ్రీను, సురగాని లింగయ్య

చిలుకూరు : ఎస్టీయూ (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) చిలుకూరు మండల నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వరుసగా రెండోసారి యలగొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సురగాని లింగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులుగా కొండా వెంకయ్య, రామినేని వీరస్వామి, గుండు ఆదినారాయణను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎస్టీయూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బంధం వెంకటేశ్వర్లు, ఓరుగంటి నాగేశ్వరరావు, ఎన్నికల అధికారిగా సిరికొండ ఉపేందర్, ఉపాధ్యాయ సంఘం సీనియర్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నడిగూడెం మండల కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం : మండల కేంద్రంలో ఎస్టీయూ (రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం) సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బంధం వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.భద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మద్దూరి వెంకటరెడ్డి, జిల్లా కౌన్సిలర్‌గా భూక్యా చందూలాల్, ఆర్థిక కార్యదర్శిగా పాయల నాగార్జున, అదనపు ప్రధాన కార్యదర్శిగా వెంకటాచారి, గౌరవ అధ్యక్షుడిగా శోభన్‌బాబుతో పాటు మరో 10 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కాన్వాయ్ తనిఖీ

కోదాడరూరల్ : కర్నాట డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కాన్వాయ్‌ను ఏపీ, తెలంగాణ సరిహద్దు కోదాడ మండల రామాపురం క్రాస్‌రోడ్‌లో చెక్‌పోస్ట్ వద్ద అధికారులు తనిఖీ చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహించేందుకు విజయవాడ వైపు నుంచి వస్తున్న కర్నాట డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో పాటు మాజీ మంత్రి రఘువీరారెడ్డి, ఏపీ పీసీసీ చీఫ్ గిడుగు రుద్రరాజు కార్లను సరిహద్దులో చెక్‌పోస్ట్ సిబ్బంది తనిఖీ చేశారు. తనిఖీల అనంతరం వారు కోదాడకు బయలుదేరారు.

బాణసంచా కాల్చితే పర్యావరణానికి హాని



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

హుజూర్‌నగర్ : బాణసంచా కాల్చడంతో పర్యావరణానికి హాని కలుగుతుందని, బాణసంచా కాల్చొద్దని ప్లకార్డులతో అవగాహన కల్పిస్తూ పెర్ల్ ఇన్ఫినిటీ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని శ్రీచైతన్య స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఓటు.. వజ్రాయుధం



ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని, ప్రతిఒక్కరూ ఓటును సద్వినియోగం చేసుకోవాలని నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని అరవింద డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓటుపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.సైదిరెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, వైస్ ప్రెసిడెంట్ కె.సూర్యనారాయణరెడ్డి, కళాశాల లెక్చరర్లు ప్రభాకర్, శ్రీనివాస్, లింగారెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

కొనసాగుతున్న మాలధారులకు అన్నదానం



అన్నదానానికి హాజరైన మాలధారులు

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదానం శుక్రవారం కొనసాగింది. అన్నదానానికి అక్కినేని వీరాచారి- సంధ్య, అనంతుల శ్రీశైలంవెంకటమ్మ దంపతులు, సట్టు రాము -అక్షిత, వారాణాసి భాస్కర్ దంపతులు సహకరించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వల్లోజు వెంకన్న, కుందూరు పుల్లారెడ్డి, తంగెళ్ల సాంబ, బొబ్బిలి సంజీవరెడ్డి, ఈదారావు పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల స్వీకరణ

- గడువు ముగిసేసరికి కోదాడలో 39 మంది 66 సెట్లు..
- హుజూర్‌నగర్‌లో 40 మంది 70 సెట్ల నామినేషన్లు దాఖలు

కోదాడ : కోదాడ అసెంబ్లీ స్థానానికి చివరి రోజైన శుక్రవారం మరో 14 మంది 27 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఇండిపెండెంట్ అభ్యర్థులు బొల్లం ఇందిరాయాదవ్, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, ఏలూరి వెంకటేశ్వర్లు, మందా గౌతమి, బాదె శ్రీవిద్య, చేకూరి మల్లయ్య, నూకల పద్మావతిరెడ్డి, మునుకుంట్ల భవాని, ఇస్లావత్ రవినాయక్, చెవుల వెంకటేశ్వర్లు, మారేడు రామకృష్ణ, రావిరాల సుమన్, చెరుకుపల్లి ప్రేమ్‌కుమార్, పిట్టల సైదులు తదితరులు తమ నామినేషన్ల పత్రాలను రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందజేశారు. గడువు ముగిసేసరికి కోదాడ అసెంబ్లీ స్థానానికి 39 మంది అభ్యర్థులు 66 సెట్ల నామినేషన్‌లను దాఖలు చేశారు.

ఆఖరి రోజు 24 మంది నామినేషన్ దాఖలు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ అసెంబ్లీ స్థానానికి శుక్రవారం 24 మంది 45 సెట్ల నామినేషన్‌లను దాఖలు చేశారు. ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, సీపీఎం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తదితర పార్టీల తరుపున అభ్యర్థులు తమ నిమినేషన్లు పట్టణంలోని ఆర్వో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి జగదీశ్‌రెడ్డికి అందజేశారు. సీపీఎం తరుపున మల్లు లక్ష్మి, నాగారపు పాండు, బీజేపీ తరుపున చల్లా శ్రీలతారెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా ఉత్తమ్ కమార్‌రెడ్డి, సాముల శివారెడ్డి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పిల్లుట్ల రఘు, యుగతులసి పార్టీ అభ్యర్థిగా పసుపులేటి వీరయ్య, బీఆర్ఎస్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి తరుపున జెడ్పీటీసీ చంద్రకళ, అలయన్స్ డెమొక్రటిక్ పార్టీ తరుపున టి.సైదిరెడ్డిలతో పాటు మరో 15 మంది ఇండిపెండెంట్లు తమ అనుచరులతో కలిసి వచ్చి నామినేషన్లను రిటర్నింగ్ అధికారి జగదీశ్‌రెడ్డికి అందజేశారు. నామినేషన్ల గడువు ముగిసే నాటికి మొత్తం 40 మంది 70 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు ఆర్‌ఓ తెలిపారు.



కోదాడ : నామినేషన్ దాఖలు చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి మేకల సతీష్‌రెడ్డి



కోదాడ : పత్రాలు అందజేస్తున్న బీఎస్పీ అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్



హుజూర్‌నగర్ : నామినేషన్ దాఖలు చేస్తున్న సాముల శివారెడ్డి

ర్యాలీలతో మార్మోగిన హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల చివరి రోజైన శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణం ర్యాలీలతో మార్మోగింది. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ), బీజేపీ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం నామినేషన్లు వేశారు. ఈ ర్యాలీల కోసం ఆయా పార్టీల నాయకులు నియోజకవర్గం నుంచి భారీగా జనసమీకరణ చేశారు. జెండాలు, నినాదాలతో పట్టణం హోరెత్తింది. ఆయా పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారీ ర్యాలీతో నామినేషన్‌కు..

కోదాడఅర్బన్ : కోదాడ అసెంబ్లీ స్థానానికి సీపీఎం అభ్యర్థి మట్టిపెల్లి సైదులు నామినేషన్ వేసేముందు శుక్రవారం పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక సీపీఎం కార్యాలయం నుంచి ప్రధాన రహదారి గుండా ఖమ్మం క్రాస్ రోడ్డులో ఉన్న ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం నామినేషన్ వేశారు. సీపీఎం నాయకులు, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.



కోదాడఅర్బన్ : నామినేషన్ వేసేందుకు వెళ్తున్న సీపీఎం అభ్యర్థి మట్టిపల్లి సైదులు, పార్టీ శ్రేణులు

బీఆర్‌ఎస్‌కు అడ్రస్ లేకుండా చేయాలి

- మాజీ మంత్రి రఘువీరారెడ్డి

కోదాడ : అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ, హుజూర్‌నగర్‌లతో పాటు రాష్ట్రం మొత్తం అధికార బీఆర్ఎస్ పార్టీకి అడ్రస్ లేకుండా చేయాలని మాజీ మంత్రి, ఏపీ పీసీసీ మాజీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి కోరారు. శుక్రవారం కోదాడలోని ఖమ్మం క్రాస్ రోడ్డు నుంచి ప్రధాన రహదారిపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తో కలిసి రోడ్ షో నిర్వహించారు. అనంతరం రంగా థియేటర్ సెంటర్‌లో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలు, విద్యార్థులు, యువకులు ఆత్మబలిదానం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని పది సంవత్సరాలుగా నియంత కేసీఆర్ తన గుప్పిట పట్టి దోచుకున్నాడని ఆరోపించారు. కాగా, సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభం కావాల్సిన రోడ్ షో 6- 30 గంటలకు ప్రారంభమైంది. కోదాడతో పాటు పరిసర గ్రామాల నుంచి పలువురు నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో పట్టణంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సీపీఐ నాయకుడు పల్లా వెంకటరెడ్డితో పాటు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు సభకు హాజరయ్యారు. పద్మావతి 50 వేలకు పైగా మెజార్టీతో గెలవబోతున్నదని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నప్పుడు కార్యకర్తలు చప్పట్లు, ఈలలతో హోరెత్తించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతితో పాటు చందర్‌రావు, లక్ష్మీనారాయణరెడ్డి, వంగవేటి రామారావు, ఎర్నేని బాబు, పాండురంగారావు, కౌన్సిలర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



రోడ్‌షోలో మాట్లాడుతున్న రఘువీరారెడ్డి, పక్కన డీకే శివకుమార్, పద్మావతి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- డీఆర్‌డీఓ సుందరి కిరణ్‌కుమార్

గరిడేపల్లి : ఉపాధి హామీ పనుల కల్పనలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని డీఆర్‌డీఓ సుందరి కిరణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 13వ విడత సామాజిక తనిఖీలో ఆయన మాట్లాడారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో జరిగిన పనులపై సోషల్ ఆడిట్ బృందం సామాజిక తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఓపెన్ ఫోరం నిర్వహించి నివేదికలు బహిర్గతం చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 10 కోట్ల 84 లక్షల 42462లు నిధులతో 3015 పనులను చేపట్టినట్లు తెలిపారు. వీటిలో రూ. 9 కోట్ల 39 లక్షల 57461లు కూలీలకు వేతనాలకు చెల్లించినట్లు పేర్కొన్నారు. రూ. కోటి 44 లక్షల 85వేలు మెటీరియల్ కింద చెల్లించినట్లు చెప్పారు. ఈ పనులపై సామాజిక తనిఖీ బృందం మండల వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించినట్లు వివరించారు. ప్రభుత్వ నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వనజ, అంబుడ్స్‌మెన్ లచ్చిరాం, ప్రవీణ్, రమేష్, ఏపీఓ మహేష్, సురేష్, ఈసీ సుజాత, శ్రీను, శిరీష, హారిక, వనజ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ సుందరి కిరణ్‌కుమార్

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి

- కాంగ్రెస్ కోదాడ అభ్యర్థి పద్మావతి

మునగాల : కోదాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ సాధించేందుకు కృషిచేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎన్.పద్మావతిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ముకుందాపురంలో మాజీ ఎమ్మెల్యే వి.చందర్‌రావుతో కలిసి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మునగాల ప్రాంతంలో అభివృద్ధి జరిగిందన్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సంక్షేమ పథకాలే తప్ప జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోదాడ నియోజకవర్గ నాయకులు పందిరి నాగిరెడ్డి, గరిణె కోటేశ్వరరావు, పాండురంగారావు, కాటంరెడ్డి ప్రసాదరెడ్డి, పార్టీ మండల నాయకులు ఎలక నరేందర్‌రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, కొప్పుల జైపాల్‌రెడ్డి, బోళ్ల వెంకటరెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్, గ్రామశాఖ నాయకులు నర్రా శ్రీపాల్‌రెడ్డి, నాగిరెడ్డి విజయమ్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.



మునగాల : ముకుందాపురంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న పద్మావతి

మహిళల సమస్యల పరిష్కారానికి మోదీ కృషి

- సినీ నటి, బీజేపీ నాయకురాలు జీవిత

హుజూర్‌నగర్ : దేశంలో మహిళల సమస్యల పరిష్కారానికి ప్రధాని మోదీ కృషి చేస్తున్నారని ప్రముఖ సినీనటి, బీజేపీ నాయకురాలు జీవిత అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్ బీజేపీ అభ్యర్థిగా చల్లా శ్రీలతారెడ్డి నామినేషన్ సందర్భంగా బీజేపీ, జనసేన ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవిత పాల్గొని మాట్లాడారు. గతంలో ప్రధానుల పాలనను, ప్రస్తుత నరేంద్రమోదీ పాలనను చూశామన్నారు. బీజేపీ ప్రభుత్వం దేశాన్ని ప్రపంచ పటంలో మొదటి స్థానంలో నిలిపిందని, అందుకే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలన్నారు. మహిళల శక్తిని నిరూపించేందుకు శ్రీలతారెడ్డిని నియోజకవర్గంలో అధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో కర్ణాటక ఎమ్మెల్సీ రవికుమార్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్, జనసేన రాష్ట్ర నాయకుడు ఈవి రమేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు బాల వెంకటేశ్వర్లు, ఆయా మండలాల అధ్యక్షులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో ప్రజలకు అభివాదం చేస్తున్న జీవిత, శ్రీలతారెడ్డి

వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో 24 గంటల ఉచిత విద్యుత్

- ఎంపీ, హుజూర్‌నగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్ : రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ కొనసాగుతుందని హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో మరో సెట్ నామినేషన్‌ను దాఖలు చేసిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతులకు ఉచిత విద్యుత్ రూపకల్పన చేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. అసలు దేశంలోనే మొదటిసారి రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఆయన చెప్పారు. రైతు బంధు ఆపాలని తాము ఎక్కడా చెప్పలేదని దీనిపై సీఎం స్థానంలో ఉండి కేసీఆర్ అబద్ధాలు చెప్పడం మంచిది కాదని, గౌరవంగా కూడా లేదని ఆయన అన్నారు. సీఎం ప్రకటించిన రైతు బంధు, దళితబంధు, బీసీ బంధు వీటన్నింటికీ నామినేషన్ల కన్నా ముందే నిధులు విడుదల చేయాలని తాము డిమాండ్ చేశాము తప్ప వాటిని ఆపాలని ఎక్కడా చెప్పలేదని ఆయన స్పష్టం చేశారు. వీటిపై సీఎం అబద్ధాలు మాట్లాడటం సరైంది కాదన్నారు. నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే బంధువులు విభజించుకొని పాలిస్తున్నారని, ప్రజలను ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆరోపించారు. ఈ నియోజకవర్గంలో దళితులకు, ప్రజలకు జరిగిన అన్యాయం, భూకబ్జా, దాదాగిరిపై ప్రజలు తీర్పు చెప్పబోతున్నారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గల్లా వెంకటేశ్వర్లు, డీవీ, ఈడ్పుగంటి సుబ్బారావు, ఆదెర్ల శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : కాంగ్రెస్‌లో చేరిన వారితో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

గ్యారంటీ స్కీమ్‌లను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో హుజూర్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని 20వ వార్డుకు చెందిన పలువురు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎంపీ పార్టీ కండువాలను కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బీసీ సంఘ పట్టణ నాయకులు పండ్ల హుస్సేన్ గౌడ్, గండు అర్జున్‌గౌడ్, వీరబాబు, నాగరాజు, గుడెల్లి రాంబాబు, గుడెల్లి అంజిబాబు, సింగు రవి తదితరులు ఉన్నారు. కార్యమంలో కాంగ్రెస్ నాయకులు గెల్లి రవి, ఆదెర్ల శ్రీనివాసరెడ్డి, మల్లయ్య, కృష్ణగౌడ్, సైదా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషిచేయాలి

గరిడేపల్లి : కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఎంపీపీ పెండెం శ్రీనివాస్ కోరారు. శుక్రవారం మండల పరిధిలోని వెలిదండ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సాంబయ్య, కోటేశ్వరరావు, జగన్, కిరణ్, సాంబయ్య, రామయ్య, నరసింహారావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధులు పారదర్శకంగా నిర్వహించాలి



కోదాడఅర్బన్ : ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇస్తున్న ఎంఈఓ సలీం షరీఫ్



మఠంపల్లి : ఓపీఓల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈఓ చత్రునాయక్

కోదాడఅర్బన్ : ఎన్నికల విధులు పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఎంఈఓ ఎండీ సలీం షరీఫ్ అన్నారు. శుక్రవారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ, అనంతగిరి మండలాల ఓపీఓలకు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నియమావళి, పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నిల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉన్నతాధికారులు తీసుకునే శాఖాపరమైన చర్యలకు గురవుతారన్నారు. ఎన్నికల విధులకు కేటాయించబడిన సిబ్బంది ఫామ్ -12 ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మారిన నిబంధనల ప్రకారం రెండవ శిక్షణలో కేటాయించబడిన శిక్షణ కేంద్రం వద్ద పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు. ఈ క్యాక్రమంలో అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్లు డి.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసరెడ్డి, ఎండీ హమీద్, చందా శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ ప్రక్రియపై ఓపీఓలకు శిక్షణ

మఠంపల్లి : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియపై శుక్రవారం ఓపీఓలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ పానుగోతు చత్రునాయక్ మాట్లాడుతూ ఓపీఓలకు పోస్టల్ బ్యాలెట్‌పై, ఎన్నికల విధులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, మఠంపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం ఉప్పల రామకృష్ణ, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ జాకీర్‌హుస్సేన్, ఏఎల్‌ఎంటీ రామిరెడ్డి, సీఆర్‌పీలు జ్యానస్, కమల, నాగమణి, ఓపీలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నేరేడుచర్ల : మాజీ ఎంపీటీసీకి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న చిన వెంకట్‌రెడ్డి

నేరేడుచర్ల : నేరేడుచర్ల మాజీ ఎంపీటీసీ రూపావత్ కౌసల్య బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. అదే విధంగా ఆటోనగర్‌కు చెందిన మెకానిక్‌లు సోమాచారి, నాగరాజు, శ్రీను, నాజర్, అక్బర్, సైదులు, నరేందర్‌ల ఆధ్వర్యంలో 36 కుటుంబాలు వారు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రకాశ్, నాగయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు, అజయ్, ఖాదర్‌ఖాన్, కిరణ్‌నాయక్, పాండునాయక్, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, సైదానాయక్, శ్రీను, నక్క రమాదేవి, భాస్కర్‌రావు, ఖాసీం, రాంబాబు, సతీష్ తదితరులు ఉన్నారు.

వికాస తరంగిణి సేవలు అభినందనీయం

భానుపురి : వికాస తరంగిణి కార్యకర్తల సేవలు అభినందనీయమని ప్రముఖ వ్యాపారవేత్తలు మీలా మహదేవ్, మొరిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శ్రీచిన్న జీయర్‌స్వామి పుట్టిన రోజు వేడుకలు, దీపావళి పండుగను పురస్కరించుకొని శుక్రవారం పట్టణంలోని 800 మంది బీదలను గుర్తించి వారికి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. నిజమైన బీదలను గుర్తించి ప్రతి సంవత్సరం దీపావళి పండగకు వస్త్రాలు అందజేయడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి నిర్వాహకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, మురళీధరాచార్యులు, అనంతుల దయాకర్, గజ్జల రవీందర్, బజ్జూరి కృష్ణయ్య, మల్లికార్జున్, మంజుల, వనజ, హైమావతి, అరుణ, పద్మ, విజయలక్ష్మి, పల్లవి, రజిత, శ్యామల, శోభ, రమాదేవి, సుభాషిని, మాధవి, వికాస తరంగిణి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

17 శాతంలోపు తేమ ఉండేలా చూసుకోవాలి

అర్వపల్లి : రైతులు ధాన్యంలో 17శాతం లోపు తేమ ఉండేలా చూసుకొని కేంద్రాలకు తీసుకురావాలని తిమ్మాపురం క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి నేరెళ్ల సత్యం కోరారు. శుక్రవారం మండల పరిధిలోని తిమ్మాపురం, జ్యోతులనగర్, కుంచమర్తి గ్రామాల్లో పీఏసీఎస్, సెర్ప్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి మాట్లాడారు. రైతులు కేంద్రాలకు ధాన్యాన్ని ఆరబెట్టి శుభ్రం చేసి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు వెంకన్న, మంగదుడ్ల సత్యనారాయణ, నర్సింహ, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓకు సన్మానం

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎంగా పనిచేస్తూ జాజిరెడ్డిగూడెం హెచ్‌ఎంగా బదిలీపై వెళ్లిన ఎంఈఓ బాలునాయక్‌ను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోవర్ధన్‌రెడ్డి, భాస్కర్, పూలన్, సూర్య, లక్ష్మణ్, శ్రీనివాసులు, సుధాకర్‌రెడ్డి, మంగ, శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీ ఇష్టకామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ గట్టు శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ఆయన విడుదల చేసి మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హుజూర్‌నగర్‌లో అభివృద్ధి పరుగులు పెట్టాలంటే మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలు తగలబెట్టిన ఉత్తమ్ దంపతులను హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల్లో ఓడించి బుద్ధి చెప్పి ఇంటికి పంపించాలని వైఎస్సార్ అభిమానులకు పిలుపునిచ్చారు. అనంతరం ఆయన సమక్షంలో ఎస్సీ కాలనీలో పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఆయన వెంట సర్పంచ్ శంకర్‌రెడ్డి, వర్రా వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, యర్రం శంభిరెడ్డి, మధిర సత్యనారాయణరెడ్డి, పిల్లి మరియదాసు, సురేష్, సైదులు, చెన్నారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మేనిఫెస్టో విడుదల చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు గట్టు శ్రీకాంత్‌రెడ్డి, తదితరులు

మిట్స్ కళాశాలలో ఫ్రెషర్స్ డే



వేడుకల్లో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

చిలుకూరు : మండలంలోని మిట్స్ ఇంజనీరింగ్, బీ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. వేడుకల్లో విద్యార్థులు చేసిన డ్యాన్స్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి, వైస్ చైర్మన్ గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, ఫార్మసీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ భద్రంరాజు రాము, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గ్రామ కమిటీ ఎన్నిక

మద్దిరాల : కుక్కడంలో బీజేపీ గ్రామ కమిటీని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా చామకూరి లింగయ్య, ఉపాధ్యక్షుడిగా పులుగుజ్జ రాజు, ప్రధాన కార్యదర్శిగా బొమ్మెర రవి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జలగం అచ్చయ్యగౌడ్, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు చామకూరి బుచ్చయ్య, నాయకులు బీసు పెద్ద వీరన్న, బీసు చిన్న వీరన్న, బొమ్మెర వెంకన్న, బింగి సోమయ్య, ఉప్పలయ్య, చిన్న ఉప్పలయ్య, బుచ్చిరాములు, తదితరులు పాల్గొన్నారు.